www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 మార్చి 2023



'వక్ఫ్ ట్రిబ్యునల్‌పై జగన్ హామీ అమలు'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేశారని జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మొహమ్మద్ ఆరిఫ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక జాంపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మసీదులు, దర్గాలు వంటి ముస్లిం ధార్మిక ప్రదేశాల సంరక్షణకు, పేద ముస్లిముల సంక్షేమానికి ఉపయోగపడాల్సిన వక్ఫ్ బోర్డ్ ఆస్తులను గత ప్రభుత్వ హయాంలో రాబందుల్లా పీక్కుతిన్నారని చెప్పారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తానని జగన్ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న ట్రిబ్యునల్‌ను మన రాష్ట్రంలోని కర్నూలుకు తరలించడమే కాక, జస్టిస్ జి.భూపాల్ రెడ్డిని ట్రిబ్యునల్ చైర్మన్‌గా నియమించారన్నారు.

అసాధ్యంగా ఉగాది 'గృహ' లక్ష్యం

- సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం
- గడువు రెండు వారాలే
- అధికారుల మల్లగుల్లాలు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ల పథకం లక్ష్య సాధనలో వెనుకంజలో ఉంది. ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహ ప్రవేశాలు చేపడతామని అధికార యంత్రాంగం ప్రకటనలు చేసిన విషయం విదితమే. అయితే కేవలం మరో రెండు వారాలే గడువు ఉన్నప్పటికీ తొలిదశ లక్ష్యం చేరుకోవడం సాధ్యం కాలేదు. ఉగాది నాటికి 18,273 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యం తీసుకోగా గడువు తేదీ నాటికి 11,954 మాత్రమే పూర్తయ్యాయి. లక్ష్యంలో 65 శాతం మాత్రమే చేరుకున్నారు. గడువు తేదీ నాటికి 14,148 ఇళ్లు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఆ విధంగానూ 4,125 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గతేడాది డిసెంబరులో గృహప్రవేశాలు చేయాలని తొలుత లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు గణనీయంగా పెరగడం, ఇసుక కొరత, ప్రజల్లో కొనుగోలు శక్తి లేకపోవటం వంటి కారణాలు వేధించాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఉగాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యం తీసుకున్నారు. లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చారు.

జిల్లాలో 54,418 ఇళ్ల స్థలాలు మంజూరు

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా గృహ నిర్మాణానికి ప్రాధాన్య మిచ్చింది. జిల్లావ్యాప్తంగా జగనన్న కాలనీ లేఅవుట్‌లను ఏర్పాటు చేసింది. మొత్తం 54,418 మందికి ఇళ్ల పట్టాలను అందించింది. గృహనిర్మాణం కింద ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు కేటాయించినట్టు ప్రకటించింది. నివాసయోగ్యం కాని ప్రాంతాలైన ఆవ భూములు, కొండలు, గుట్టలు, ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో లేఅవుట్‌లు కేటాయించడంతో లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీనికితోడు సెంటున్నర స్థలం కేటాయించడంతో ఎక్కువ మందిలో ఆశలు నీరుగారిపోయాయి. కొన్ని చోట్ల లేఅవుట్లు కేటాయించి రెండేళ్లు దాటుతున్నా వాటిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. దీంతో నిర్మాణాలకు లబ్ధిదారులు విముఖత చూపారు. దీంతో అధికారులు ఒత్తిడి చేసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఇప్పుడిప్పుడే మౌలిక వసతులు

లేవుట్లలో మౌలిక వసతులు ఇప్పుడిపుడే కల్పిస్తున్నారు. ప్రధానంగా ఇసుక లభ్యత లేకపోడం కూడా ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. సాక్షాత్ గృహ నిర్మాణ శాఖ మంత్రి సమక్షంలోనే ఇసుక కొరత అంశాన్ని జిల్లా ప్రజా ప్రతి నిధులు ప్రస్తావించారు. అటు మంత్రి కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఇసుక విషయంలో ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. దాని ప్రభావం ఇళ్ల నిర్మాణంపై పడుతోంది. కాలనీల్లో రోడ్లు, కాలువల నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ విభాగానికి అప్పగించారు ఆర్‌డబ్ల్యుఎస్ బోర్ల తవ్వకాలపై దష్టిపెట్టింది. విద్యుత్ శాఖ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసే పనిలో పడింది. ఇలా మౌలిక వసతులు కల్పించక ముందే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతుండడంతో చాలామంది లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. జిల్లాలో 240 మంది లబ్ధిదారులు ఇప్పటికీ నిర్మాణాలకు పునాది కూడా వేయలేదు.

జిల్లా వ్యాప్తంగా 306 లే అవుట్లు

జిల్లావ్యాప్తంగా 306 లే అవుట్‌లను ఎంపిక చేశారు. 54,418 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. బేస్‌మెంట్ తక్కువ దశలో 26,933 ఉన్నాయి. బేస్‌మెంట్ లెవల్‌లో 8,885 ఇళ్లు ఉన్నాయి. రూఫ్ లెవల్‌లో 1,834 ఉన్నాయి. రూఫ్ దశలో 773 ఉన్నాయి. ఈ నెల 22 ఉగాది నాటికి తొలి దశలో 18273 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నారు. ఇప్పటి వరకూ 1,1954 పూర్తయ్యాయి. తొలి లక్ష్యంలో 6319 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. కేవలం 15 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఈ లెక్కన రోజుకు సుమారు 438 చొప్పున ఇళ్లు చొప్పున పూర్తి చేస్తే కానీ లక్ష్యానికి చేరుకోలేరు.

రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉన్నాము

ఉగాది నాటికి తీసుకున్న లక్ష్యంలో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్నాము. జిల్లావ్యాప్తంగా ఉగాది నాటికి 14,148 ఇళ్లు పూర్తి చేసే అవకాశం ఉంది. అన్ని కాలనీల్లో మౌళిక వసతులు, సౌకర్యాలు కల్పించే దిశగా ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోంది. జిల్లాలో రాజమండ్రి అర్బన్, పెరవలి లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతోంది.

- జి.పరశురామ్, ఇన్‌ఛార్జి హౌసింగ్ పీడీ, తూర్పు గోదావరి జిల్లా.

ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీలు



పాఠశాలను తనిఖీ చేస్తున్న ప్రవీణ్ ప్రకాశ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ నేడు నగరంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి పలు పాఠశాలను సందర్శించారు. ఆర్యాపురం నన్నయ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను సందర్శించి 5వ తరగతి విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. 8వ తరగతిలో బైజూస్ టాబ్ కంటెంట్ గురించి ప్రశ్నించారు. ఉపాధ్యాయులు బైజూస్ కంటెంట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సీతంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరూ యూనిఫారం ధరించి రావడాన్ని ప్రశంసించారు. అర్బన్ పరిధి పాఠశాలలో నూరు శాతం జివికె కిట్లు సరఫరా జరగడంపై డిఇఒ ఎస్.అబ్రహాం, రేంజ్ డిఐ దిలీప్ కుమార్‌ను అభినందించారు. జగనన్న విద్యా కానుక కిట్లు నాణ్యతగా లేవని వచ్చిన ఆరోపణలు నిరాధారమని రుజువైందన్నారు. తుమ్మలావలోని సచివాలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. టాయిలెట్స్, నాడు-నేడు పనులు, పాఠశాల పరిసర ప్రాంతాలను, నిర్వహణ పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్, విద్యా సంచాలకులు నాగమణి, డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం.తిరుమల దాస్ పాల్గొన్నారు.


వన్యప్రాణులను సంరక్షించాలి



మాట్లాడుతున్న రేంజ్ అధికారి

ప్రజాశక్తి-గోకవరం

వన్యప్రాణుల సంరక్షణకు అటవీ సిబ్బందితో పాటు పౌర సమాజం భాగస్వామ్యం అవ్వాలని ఫోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ అన్నారు. సూదికొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో వన్యప్రాణులు సంరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1973లో మనుగడ ముప్పు ఎదుర్కొంటున్న వన్యప్రాణుల అంతర్జాతీయ వ్యాపారం ఒప్పందం ద్వారా ఐక్యరాజ్యసమితి వన్యప్రాణుల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. వన్యప్రాణులను అక్రమ రవాణా చేస్తున్న దేశాల జాబితాలో మనం 4వ స్థానంలో ఉండడం బాధాకరమన్నారు. ఫోక్స్‌పేట రేంజ్ అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించి అటవీ కార్చిచ్చుకు కారణమయ్యే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి రాజా, ఫారెస్ట్ సెక్షన్ అధికారి భూపాల్, ఫారెస్ట్ బీట్ అధికారి ప్రశాంత్ కుమార్, కె.మనోహర్, కెడి.శ్రీను, డిఇఒ గోవింద్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు

గోకవరంలో బేటీ బచావో.. బేటీ పడావో..

ప్రజాశక్తి-గోకవరం


మండల కేంద్రమైన గోకవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బేటీ బచావో.. బేటి పడావో కార్యక్రమం ఎంపిహెచ్ఇఒ వైఎస్ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలంతా చదువుకుని అత్యున్నత స్థానాలు అధిరోహించాలన్నారు. భ్రూణ హత్యలు నివారించాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టారీత్యా నేరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మేరీ కృప, శైలజ, సుజాత, శ్రీనివాస్, పవన్, రమణ, నాగలక్ష్మి, సూర్యకాంతం విద్యార్థులు పాల్గొన్నారు.

కువైట్ నుంచి వచ్చిన మహిళకు కరోనా

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

కువైట్ నుండి వస్తున్న మహిళకు విమానాశ్రయంలో పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా గుర్తించినట్లు ఉండ్రాజవరం పిహెచ్‌సి డాక్టర్ ప్రసాద్ తెలిపారు. కువైట్ నుండి మార్చి 1న వచ్చిన మహిళకు విమానాశ్రయంలో కరోనా పరీక్షలు నిర్వహించగా, కరోనా నిర్ధారణ అయినట్టు తెలిపారు. ప్రస్తుతం మహిళకు కరోనా లక్షణాలు ఏమీ లేవని, మరోసారి పరీక్షలు నిమిత్తం రేపు సాంపిల్స్ తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమెను హోమ్ ఐసోలేషన్‌లో ఉంచినట్లు డాక్టర్ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తు జాగ్రత్తగా మాస్కులు ధరించి, జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

ఘనంగా కోరుకొండ రథోత్సవం ప్రారంభం



రథయాత్రలో పాల్గొన్న మంత్రి

ప్రజాశక్తి -కోరుకొండ

కోరుకొండ శ్రీలక్ష్మీనర్శింహస్వామివారి రథోత్సవం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. స్వామివారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవాన్ని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, రుడా ఛైర్‌పర్సన్ ఎం.షర్మిలరెడ్డి, కలెక్టర్ కె.మాధవీలత పాల్గొన్నారు. ఆలయంవద్ద మధ్యాహ్నం సుమారు 2 గంటలకు ప్రారంభమైన రథోత్సవం గ్రామంలోని ప్రధాన వీధులగుండా సాగి తిరిగి సాయంత్రం ఆలయం వద్దకు చేరుకుంది. రథోత్సవంలో పరిసర మండలాల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి వేలాదిమంది పాల్గొన్నారు. హోమ్ మంత్రి, కలెక్టర్, ఎంఎల్ఎ తొలుత కొండపైనున్న స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామంలో వర్తక, వ్యాపార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు.

కోరుకొండ తీర్థంలో అపశృతి

కోరుకొండ తీర్థంలో దురదష్టవశాత్తు అపశృతులు చోటు చేసుకున్నాయి. రథోత్సవంలో గ్రామంలోని సాయిబాబా ఆలయం వద్ద రథం లాగుతున్న కానవరం గ్రామానికి చెందిన కాపవరపు నాగు ప్రమాదవశాత్తు రథం చక్రాల కింద పడిపోవడంతో ఒక కాలు నుజ్జునుజ్జయింది. ప్రమాదానికి గురించిన నాగును చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. మధ్యాహ్నం కొండపైన గోకవరం మండలం బాలాజీపేటకు చెందిన ఒక మహిళ చీరకు దీపాలు అంటుకోవడంతో చేతిపైన గాయాలయ్యాయి. ఆమెను మహిళా కానిస్టేబుల్ సాయంతో కొండ క్రిందకు తీసుకువచ్చి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించారు.

బాలయోగి నేటి నేతలకు ఆదర్శం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కుగ్రామం నుండి దేశ రాజధాని ఢిల్లీ స్థాయి వరకు ఎదిగి లోక్‌సభ స్పీకర్‌గా పని చేసిన జిఎంసి బాలయోగి నేటితరం నాయకులకు ఆదర్శనీయమని గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. బాలయోగి 21 వర్ధంతి సందర్భంగా గన్ని కృష్ణ ఆధ్వర్యంలో కంబాలచెరువు పార్కులో ఉన్న బాలయోగి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాచపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు తలారి ఉమాదేవి, రాయి అప్పన్న, వాసిరెడ్డి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణి, మజ్జి పద్మ, తంగెళ్ల బాబీ, కడలి రామకృష్ణ, ఇన్నమూరి రాంబాబు, ద్వారా పార్వతి సుందరి, మాటూరి రంగారావు పాల్గొన్నారు.

డిజిపి ప్రకటనలు ఆశ్చర్యకరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రశాంతతకు నిలయమైన రాజమహేంద్రవరంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు వరుసగా నేరాలు చేస్తుంటే డిజిపి మాత్రం ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉందని ప్రకటించడం ఆశ్చర్యానికి గురి చేసిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా ఆయన ఈ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గంజాయి సేవించి బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు. ఎన్నో నేరాలు, దారి దోపిడీలు, దాడులు, దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. రాత్రి పది దాటిన తరువాత ప్రజలు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేత్తో పట్టుకుంటున్నారని చెప్పారు. ఇటీవలే బ్లేడ్ బ్యాచ్ ముఠా పట్టపగలు రోడ్డుపై గొడవపడి తన కారుకు అడ్డంగా వచ్చారని,కారులో తనను చూసి పక్కకు వెళ్లిపోయారని, అదే సామాన్యులైతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.



నామను సన్మానిస్తున్న నాయకులు

కాపు సంఘం అధ్యక్షునిగా నామన

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి పట్టణ కాపు సంఘం అధ్యక్షునిగా నామ సత్యనారాయణ (బుజ్జి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా మైగాపుల రాజారావు, కార్యదర్శిగా ఊటుకూరు శ్రీను, సహాయ కార్యదర్శిగా గోలి మణికంఠ, కోశాధికారిగా మారిశెట్టి చిట్టిబాబు, గౌరవాధ్యక్షునిగా బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, నామన పరమేశ్వరరావు, ఒంబోలు పోసి బాబు, మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

కార్మికులకు రూ.పది వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గోపాలపురం

మధ్యాహ్నం భోజన పథకంలో కార్మికులకు రూ.పది వేల వేతనం ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకిపాటి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద కార్మికులు ఎంఇఒ శ్యామ్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు కనీసం గుర్తింపు లేదని, జగనన్న గోరుముద్ద పథకంలో రోజుకు రెండు మూడు రకాలు వంటలు అప్పు చేసి పెట్టవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జె.పుష్పావతి, జి.భాగ్యలక్ష్మి, కె.పోచమ్మ, సిహెచ్.ఝాన్సీ, కె.నాగమణి పాల్గొన్నారు.

దుర్గంధం నుంచి కాపాడాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ఎస్‌సి పేటను ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో చెత్త వేయవద్దని ఏరియా వాసులు శుక్రవారం సర్పంచ్ మెండే వెంకటరావుకు వినతిపత్రం ఇచ్చారు. పారిశుధ్య సిబ్బంది సుమారు 3 నెలలు నుంచి ఊరిలోని చెత్తనంతటినీ పేటకు దగ్గరగా పారబోయడం, ఆ చెత్త కాల్చినపుడు విడుదలవుతున్న దట్టమైన పొగ కారణంగా శ్వాస కోశ వ్యాధులు, ఉదర సంభదిత వ్యాధులు వస్తున్నాయన్నారు. గర్భిణులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డొల్ల జాషువా, పొలుమాటి నర్శింహులు, రాయడు సువర్ణరాజు, మద్రి మహాలక్ష్మడు, తూరుగోపు వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటరావు, కాలదాసి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

చోరీ, పోగొట్టుకున్న ఫోన్ల రికవరీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

జిల్లాలో సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్న, చోరీకి గురైన బాధితుల కోసం ప్రారంభించిన చాట్‌బాట్ సేవలతో రూ.22,30,500 విలువైన 117 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్టు ఎస్‌పి సుధీర్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ల మిస్సింగ్ కేసులు ఎక్కువైనందున ఎఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, డిఎస్‌పిలు ఎంజెవి.భాస్కరరావు, జి.గురునాథ్‌బాబు పర్యవేక్షణలో పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందజేసే నిమిత్తం, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్టు చెప్పారు. చాట్‌బాట్ సేవలు ప్రారంభించిన అనతికాలంలోనే బాధితులకు ఫోన్‌లు రికవరీ చేసి అందించడంతో అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాది లోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నవరత్నాలు పేదలందరికీ సొంతింటిలో భాగంగా రానున్న ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన పూర్తి లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గృహ నిర్మాణ లక్ష్యాలపై హౌసింగ్, సమన్వయ క్షేత్రస్థాయి అధికారులతో మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఉగాది నాటికి 18,273 నిర్దేశించిన గృహ నిర్మాణాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 14,231 గృహాలు పూర్తయ్యాయని, మరో 4,042 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న వాటిని వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లే అవుట్లలో మౌలిక వసతుల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వారం వారం లక్ష్యాలను నిర్ణయించుకుని ఆ మేరకు పూర్తి చేయాలని, ప్రతి రోజు సమీక్ష చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ల నుంచి హౌసింగ్ అధికారుల వరకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా హౌసింగ్ అధికారి జి.పరశురామ్, డ్వామా పీడీ జిఎస్.రాజగోపాల్ పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యాన స్ట్రీట్ వాక్



వాక్‌లో పాల్గొన్న వైద్యాధికారులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక దానవాయిపేట రౌండ్ పార్క్ నుండి స్కానింగ్ సెంటర్ల వీధి వైపు నిర్వహించిన స్ట్రీట్ వాక్‌లో డిఎంహెచ్ఒ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఇతర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అమలు చేసే కార్యక్రమాల్లో పిసిపిఎన్‌డిటి చట్టం, మహిళల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాలు, స్కానింగ్ సెంటర్ల పర్యవేక్షణకు డెకాయ్ ఆపరేషన్, పాఠశాలలో ఆరోగ్య విద్యా బోధన వంటి కార్యక్రమాలు 8వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపారు. మార్చి 8 వరకు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రతి అంశాన్ని ట్విట్టర్ ఎకౌంటులో పోస్ట్ చేస్తామన్నారు. 8వ తేదీన నిర్వహించే ఉమెన్స్ డే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.వసుంధర, డిఎల్ఎటిఒ డాక్టర్ సుధాకర్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు

పాత్రికేయులు బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రమాద బీమా పాలసీని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆబోతు అనిల్‌కుమార్ పాత్రికేయ మిత్రులకు సూచించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సభ్యులందరకీ ప్రమాద బీమా చేయించారు. రూ.399కు రూ.10 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. 18 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసు వారు అర్హులని తెలిపారు. పాత్రికేయ మిత్రులందరూ ఈ ప్రమాద బీమా చేయించుకోవాలరన్నారు.



అన్నదానంలో పాల్గొన్న దుర్గేష్

కడియంలో మహాన్నదానం

ప్రజాశక్తి-కడియం

ఆధ్యాత్మిక చింతనతో శాంతియుత సమాజం ఏర్పడుతుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం ఆయన కడియం పడాల వారి వీధిలో పున్ణనిర్మించిన సీతారామ చంద్రస్వామి పంచమ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ అన్నదానంలో ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, గ్రామ పెద్దలు చిక్కాల ఈశ్వరరావు, బోనం సత్యనారాయణ, రావిపాటి శ్రీనివాసరావు, గారపాటి తాతబ్బాయి, తమ్మిశెట్టి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు పడాల గోవిందు, ఉప్పులూరు నాగభూషణం, లక్కింశెట్టి శ్రీనివాసరావు, చిక్కాల ఏడుకొండలు పాల్గొన్నారు.

ముద్దాల అనుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కడియం

బొమ్మూరుకు చెందిన ముద్దాల అను వైసిపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమితులన సందర్భంగా శుక్రవారం ఘనంగా సత్కరించారు. కడియం మండల జెసిఎస్ అధ్యక్షుడు ఈశ్వరా నర్సరీ అండ్ ఫామ్ అధినేత తాడాల చక్రవర్తి ఆధ్వర్యంలో నర్సరీలో జరిగిన ఈ కార్యక్రమంలో అనును ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు యాదల స్టాలిన్, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, బోడపాటి సత్యనారాయణ, తాడాల అనిల్, తాతపూడి బాబీ, తోకల శ్రీనివాస్, తిరుమలశెట్టి శ్రీనివాస్, జనపరెడ్డి బాబీ, కొత్తపల్లి వెంకన్న, టి.రఘు, ఆరేటి వెంకట్రావు, జంగా కేదార్, కొత్తపల్లి సత్య పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వేలివెన్ను, పాలంగి గ్రామాల్లో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి పి.జగదాంబ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకుల వద్ద క్లోరినేషన్‌పై ఆరా తీశారు. ప్రజలకు తాగునీటి సరఫరాపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ల ద్వారా చెత్త, వ్యర్థాలను సంపదగా మార్చుకోవాలని ఆమె సూచించరాఉ. పాలంగిలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు, కార్యదర్శులు హసన్ జానీ, వంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి.. రాజమహేంద్రవరానికి చెందిన లేగా దుర్గాప్రసాద్(34) గురువారం రాత్రి రాజమహేంద్రవరం నుంచి తన అత్తగారి ఇంటికి గోకవరం వస్తున్నాడు. మార్గమధ్యలో బావాజీపేట వద్ద గల హెచ్‌పిసిఎల్ బంకు సమీపంలో బైకు అదుపుతప్పి ఒక మట్టి గుట్టకు గుద్దుకుని దుర్గాప్రసాద్ తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. గోకవరం ఎస్ఐ శ్రీనివాస్ రావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటి పనిలో చేరి.. బంగారం చోరీ

ప్రజాశక్తి-నిడదవోలు

ఇంటి పనిలో చేరిన మహిళ 13 కాసుల బంగారు వస్తువులు చోరీ చేసిన ఘటన నిడదవోలులో గురువారం చోటుచేసుకుంది. నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజు తెలిపిన వివరాలివి.. నిడదవోలు శాంతినగర్‌లో కుమారుడు సిహెచ్.శ్రీనివాస్ తో కలిసి నిడదవోలు కరూర్ వైశ్య బ్యాంక్ వెనుక జయలక్ష్మి నివసిస్తున్నారు. గురువారం ఉదయం కొవ్వూరు యస్‌బిఐలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు శ్రీనివాస్ వెళ్లారు. అనంతరం పని చేస్తానంటూ వచ్చిన గుర్తు తెలియని మహిళను జయలక్ష్మి ఇంటిపనిలో పెట్టుకుంది. సాయంత్రం వరకు పని చేసిన మహిళ మొదటిగా మత్తు మందు కలిపిన జ్యూస్‌ను జయలక్ష్మి కి ఇవ్వగా ఆమె తాగింది. అయితే మత్తు సరిగా ఎక్కక పోవడంతో రెండోసారి మత్తుమందు కలిపిన తాగునీరు జయలక్ష్మికి తాగించింది. అనంతరం ఆమె మత్తులోకి జారుకుంది. అనంతరం పనిచేయడానికి వచ్చిన మహిళ 13 కాసుల జయలక్ష్మి మెడలోని రెండు పేటల బంగారు గొలుసు, రెండు బంగారు గాజులు దొంగలించుకుని పారి పోయిందని ఎస్ఐ శుక్రవారం తెలిపారు. కుమారుడు సిహెచ్. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు నిడదవోలు ఎస్ఐ కేసు నమోదుచేశారు.

బాలిక అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని గుడిగూడెం గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. ఈనెల 2న గుడిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి వచ్చారు. ఈ సమయానికి టెన్త్ చదివి ఇంటి వద్దనే ఉంటున్న బాలిక రెండవ తేదీ ఉదయం నుంచి కనిపించడం లేదు. ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామ శివారు పొలాల్లో గురువారం రాత్రి పేకాట స్థావరం పై పోలీసులకు అందిన సమాచారంలో దాడి చేశారు. ఈ దాడిలో పదిమందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి, రూ.75 వేలు స్వాధీనం చేసుకున్నట్లు నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

చోరి కేసుల్లో వ్యక్తికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-మండపేట

మోటర్ సైకిల్, టివి, నగదు చోరీల కేసుల్లో వ్యక్తికి 6 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. 2022 ఏడాదిలో స్థానిక విజయలక్ష్మి నగర్‌లోని బి.ఫిట్‌జిమ్, గాంధీనగర్‌లో మోటర్ సైకిల్, టివి, నగదు చోరీ కావడంతో బాధితులు పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు వేర్వేరు కేసులు నమోదు చేసిన ఎస్ఐ ఎం.అశోక్ పట్టణంలోని శ్రీనగర్‌కు చెందిన రాయుడు దుర్గారావును అదుపులోనికి వస్తువులను రికవరీ చేసి నిందితునిడిని కోర్టులో హాజరుపరచగా ఎపిపి వి.శ్రీరాములు వాదించగా, ఆలమూరు జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ డాక్టర్ కె.దీప దైవకప శుక్రవారం నిందితునికి రెండు కేసుల్లో 3 నెలలు, రూ.1000 చొప్పున 6 నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

లిక్కర్ క్వాటర్ బాటిల్స్ అక్రమంగా కలిగి ఉండి, వాటిని అధిక ధరలకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం కాకినాడ టూ టౌన్ లాండ్ ఆర్డర్ పోలీసులు కాకినాడ విముక్తి కాలనీకి చెందిన విశ్వాల కిషోర్, విశ్వాల అవినాష్‌లను అదుపులోకి తీసుకుని, ఎనిమిది బాట్లిళ్లు స్వాధీనం చేసుకుని వీరిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరిపై గతంలో గంజాయి అమ్మకం, ఇతర కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వీరికి 14 రోజుల పాటు కాకినాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్ విధించింది.

రెండు తాటాకిళ్లు దగ్ధం

- రూ.మూడు లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం బురద కోట గిరిజన గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు ముర్ల సత్యవతి, మాడెం కష్ణ తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం తెల్లవారుజామున సంభవించడంతో ఇంట్లోని సామగ్రి ఎక్కడదిక్కడ వదిలి ప్రాణ భయంతో పరుగులు తీశామన్నారు. సుమారు మూడు లక్షలు మేర ఆస్తి నష్టం సంభవించింది అని తెలిపారు. నిలువ నీడ లేకుండా రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జెఎన్‌టియుకె చెస్ టీమ్‌కు దిలీప్

ప్రజాశక్తి - గండేపల్లి


నాగ దిలీప్

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇఇఇ థర్డ్ ఇయర్ విద్యార్థి జి.నాగ దిలీప్ జె,.ఎన్.టి.యు.కె చెస్ టీమ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చెన్నై ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలో ఈ నెల 10 నుండి 13 వరకు జరగనున్న సౌత్ జోన్ కాంపిటీషన్‌లో జె.ఎన్.టి.యు.కె తరపున దిలీప్ ఆడనున్నట్లు తెలిపారు. నాగదిలీప్‌కు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి అభినందించి దిలీప్‌కు రూ.5000 బహుమతి అందించారు. ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, పీజికల్ డైరెక్టర్. సి.హెచ్. మురళీ మోహన్ దిలీప్‌ను అభినందించారు.

యానాం వార్తలు

'రుంగ్ట' చర్చలు సఫలం

- సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - యానాం


రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్ యాజమాన్యంతో కార్మికులు

యానాం నియోజక వర్గ అడవి పొలంలో రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా కొనసాగుతున్న పోరాటంలో కార్మికులు విజయం సాధించారు. ఈ మేరకు యానాం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జాయింట్ మీటింగ్‌లో నాలుగు గంటల పాటు జరిగిన చర్చలలో భాగంగా యాజమాన్యం కార్మికుల మధ్య చర్చలు సఫలీకతమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు ఇంక్రిమెంట్లు 9 శాతం నుండి 28 శాతానికి, బోనస్‌లు 8.33 నుండి 12 శాతం పెంచడం జరిగిందన్నారు. కార్మికులకు కావలసిన సదుపా యాలు ఏర్పాటు చేయడానికి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. వీటన్నిటికీ సంబంధించి అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ డి దయానితి సమక్షంలో ఇటు యాజమాన్యానికి అటు కార్మికులకు మేలు జరిగేలా ఒప్పంద పత్రాలు రాసుకున్నట్టు తెలిపారు. కార్మికులు ఐక్యతగా పోరాడాలని పోరాడితే కచ్చితంగా విజయం సాధిస్తామని ఈ సందర్భంగా కార్మికులకు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మధుబాబు, దాసు, రాజశేఖర్, సోమరాజు,శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలయోగికి ఘన నివాళి


బాలియోగి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా యానాం సమాచార శాఖ ఆధ్వర్యంలో స్థానిక మినీ సివిల్ స్టేషన్ సమీపంలో జిఎంసి బాలయోగి విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రఘునాయి గమ్, ఎస్ఐ శేరు నూకరాజు, రేకాడి నాగేశ్వర రావు పూల మాలలతో నివాళు లర్పించారు.

ప్రభుత్వ తీరుతో ఎంఎల్ఎ హక్కులకు భంగం

- అన్నాడిఎంకె మాజీ ఎంఎల్ఎ మణికందన్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి సీఎం ఇచ్చిన నామినేటెడ్ పదవిని పెట్టుకుని యానాం నియోజక వర్గం నుంచి ఎన్నికైన శాసనసభ్యుడిని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు వేధించడం తగదని, ఎంఎల్ఎ హక్కులకు భంగం కలిగించేల ప్రభుత్వం వ్యవహరిస్తోందని శుక్రవారం పుదుచ్చేరి అన్నాడిఎంకె డిప్యూటీ సెక్రటరీ వైయాపురి మణికందన్ ఒక ప్రకటనలో విమర్శించారు. యానాం నియోజక వర్గంలో ఎంఎల్‌గా పోటీచేసి ఓడిపోయారని ప్రజాతీర్పును ఆయన మనస్ఫూర్తిగా అంగీకరించడం లేదన్నారు. మల్లాడికి ఢిల్లీ ప్రత్యేకప్రతినిధిగా పదవిని కట్టబెడితే ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లారని, ఎలాంటి పథకాలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. స్వతంత్ర ఎంఎల్ఎ ప్రాథమిక హక్కులను కాలరాయడనికే ఆయన పదవిని వినియోగించు కుంటున్నారు. ఎంఎల్ఎ వేదికపై ఉండగా ఒక మాజీ మంత్రితో పింఛన్ ధ్రువీకరణపత్రాలను అందజేయడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. అనైతిక రాజకీయ విధ్వంసాన్ని ఆపాలంటూ ఎల్జీ తమిళసైకు విన్నవించినట్లు తెలిపారు. కళ్ల ముందే తన హక్కును లాక్కోవడం చూసి స్వతంత్ర ఎంఎల్ఎ ప్రశ్నించారన్నారు. ఈ గలాటా చేయడానికి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిని నియమించారా పుదుచ్చేరి ప్రభుత్వ కూటమిలో భాగమైన బిజెపికి మద్దతిస్తున్న స్వతంత్ర ఎంఎల్ఎకు ఈ దుస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బేటీ బచావో - బేటీ పడావో

యానాం గిరియంపేట పెరియర్ కామరాజర్ ప్రభుత్వ పాఠశాలలలో హెచ్‌ఎం దేంగేటి త్రిమూర్తుల అధ్యక్షతన బేటీ బచావో బేటీ పఢావో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు వంటల పోటీలు,ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్ ఏ ఓ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ బహుమతులు ప్రదానం చేశారు.


రవికి అభినందన తెలుపుతున్న ఎంఎల్‌సి పద్మశ్రీ, శేషారెడ్డి

రవికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, చేయూత సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవి కుమార్ గౌరవ డాక్టరేట్‌కి ఎంపిక అయినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, చేయూత సంస్థ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రవికుమార్ దశాబ్ద కాలానికి పైగా ఉద్యోగం చేస్తూ వ్యక్తిగతంగా తన సొంత నిధులతో సమాజానికి అనేక సేవలు చేయడమే కాకుండా చేయూత సంస్థని ఏర్పాటు విభిన్న రంగాలలో దాతల సహాయంతో, తన బృందం ద్వారా సమాజానికి అందించిన పలు రకాల సేవలను గుర్తించి 'సామాజక సేవ రంగంలో' ఏషియన్ వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ ఈ నెల 25వ తేదీన కర్ణాటక రాష్ట్రం హొసూర్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ లక్ష్మి రాజ్యం, శృతి రెడ్డి, సుగుణ రెడ్డి, నారాయణ, భాస్కర్ రెడ్డి, చేయూత సంస్థ కార్యదర్శి అలీం పలువురు రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పెదపట్నం, నగరం, మొగల కుదురు, గ్రామాలలో జెసి కన్వీనర్ జక్కంపూడి అధ్యక్షతన శుక్రవారం గహ సారదులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. సంక్షేమ పథకాలను అర్హులకు పూర్తి స్థాయిలో అందించేలా సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులు శ్రమించా లన్నారు. కార్యక్రమంలో కొమ్మల రాము, కడి శ్రీనివాస్, కొప్పిశెట్టి హెమ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. నగర పంచాయతీ పరిదిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ప్రభుత్వం అధ్యాపకులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్ బృందం ఎంఎల్ఎ పొన్నాడను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాలలో విద్యార్థుల తరగతులకు అనుగుణమైన సదుపాయాలు లేనందున, జూనియర్ కళాశాలలో షిఫ్ట్ పద్ధతిలో తరగతులు నిర్వహించుకునే విధంగా ఉన్నతాధికారులు నుండి అనుమతులు మంజూరు చేయించాలని కోరారు. సమస్యలనూ ఎంఎల్ఎ సతీష్ కుమార్ కళాశాల్లో వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు.

వినియోగదారుల చట్టంపై మ్యాగజైన్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మిరపకాయల వీధిలోని 4,5 వార్డుల సచివాలయంలో వినియోగదారుల చట్టంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి వినియోగదారుల చట్టాలపై మ్యాగజైన్లను పంపిణీ చేశారు. ఎక్స్‌పైరీ డేట్ చూసి మందులు కొనుగోలు చేయాలని, ఐదు కిలోమీటర్ల లోపు గ్యాస్ బండ డెలివరీకి అదనపు చార్జీలు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. వినియోగదారులు మోసాలకు గురైతే జిల్లా, రాష్ట్ర కమిషన్‌ల ద్వారా న్యాయం పొందవచ్చని సూర్యనారాయణమూర్తి వివరించారు. సదస్సులో సచివాలయం కార్యదర్శి డివిఎన్ మూర్తి, సంఘం సభ్యులు కెవివి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యాన తోటల సాగుకు సబ్సిడీ

ప్రజాశక్తి-సామర్లకో రూరల్

ఎంపి ఎంఐపి ద్వారా ఎవరైనా రైతులు ఉద్యాన తోటలకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వేసుకోవాలి అనుకుంటే 5 ఎకరాలు లోపు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలు పైన 70శాతం సబ్సిడీ, 10 ఎకరాలు ఆ పైనా 50శాతం సబ్సిడీ రైతులకు ఇస్తామని ఉద్యాన శాఖ అధికారి ఎన్. సుజాత తెలిపారు. సామర్లకోట మండలంలో పనసపాడు గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి సుజాత అధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ తోటబడి కార్యక్రమంలో భాగంగా మల్లెతోటలో సమగ్ర సస్య రక్షణ గురించి రైతులకు వివరించారు ఉద్యాన శాఖ ద్వారా వేపనూనె, ట్రైకోడేర్మా విరిడి, పాస్ఫోబ్యాక్టీరియా, అజటో బ్యాక్టీరియా, మైక్రో న్యూట్రాన్స్ మల్టీకె (13-0-45) మొ, ఉత్పత్తులను రైతులకు అందజేశారు. కూరగాయ తోటలు, పందిరి తోటలు వేసుకునే రైతులకు ఒక ఎకరా పొలానికి పందిరి, ట్రెల్లిస్, మల్చింగ్, విత్తనాలకు సబంధించిన బిల్లు తీసుకుని రైతు భరోసా కేంద్రలలో సమర్పించి నట్లయితే అధికారులు క్షేత్ర సందర్శన చేసిన తరువాత ఒక ఎకరాకు రూ.8000 ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందజేస్తారన్నారు. విఎఎ ఎంవివి రమణ, రైతులు పడాల రాము, పడాల బుచ్చిబాబు, పడాల శేఖర్, దాసు తదితర రైతులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడులతో నవధాన్యాల సాగు

ప్రజాశక్తి - పెద్దాపురం

నవధాన్యాల సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు అధికాదాయం పొందవచ్చునినవధాన్యాల సాగు డివిజనల్ ట్రైనర్ గంగరాజు రైతులకు సూచించారు. పెద్దాపురం మండలం తిరుపతి, చెదలాడ గ్రామాలలో శుక్రవారం నవధాన్యాల సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో వివరించారు. ఖరీఫ్ పంటకు 45 రోజులు ముందు 18 నుంచి 30 అకాల విత్తనా లతో ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ పద్ధతిలో వెద జల్లుకుని చివరి దుక్కులో లేదా దమ్ములో కలియదున్నాలన్నారు. దీనివల్ల భూముల్లో ఉన్న వానపాములు, సూక్ష్మజీవులు, 50 రకాల సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూసారం పెరుగుతుందన్నారు. ఈ సదస్సులలో చదలాడ సర్పంచ్ ఒబిలి శెట్టి పెద్దకాపు, తిరుపతి విఏఏ టి రమాదేవి, చెదలాడ విఏఏ కే ఉదయకుమార్, సెక్రటరీలు బి.ఈశ్వరరావు, భార్గవ, ఎల్ విజయ లక్ష్మి, అప్పలస్వామి, కె.సూర్యలక్ష్మి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు .

నాలుగేళ్లలో పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి- కరప

వైసీపీ పరిపాలనలో నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు అన్నారు. శుక్రవారం నడకుదురు గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ విధ్వంస, అరాచకాలపై టిడిపి ముద్రించిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బుంగ సింహాద్రి గుల్లిపల్లి శ్రీనివాస్ యాసలపు విష్ణు సింగంపల్లి రామకృష్ణ పిల్లి రాముడు వాసంశెట్టి కృష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు, పంపన కన్నారావు, రెడ్డి సత్యనారాయణ, గంజా రాంబాబు, పడమటి వీరబాబు, మిరపల ప్రకాష్, మద్దూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

లౌడ్ స్పీకర్లకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-కొత్తపేట

జాతరలు, పండుగలు, వివాహది శుభకార్యములు, క్రైస్తవ సభలు, సమావేశాల కొరకు లౌడ్ స్పీకర్లు ఉపయోగించే నిర్వాహకులు పోలీసుల అనుమతి పొందాల్సిందే అని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించేవారు రోజుకు రూ.100 చొప్పున బ్యాంకులోగాని లేదా గుర్తింపు పొందిన మీ సేవ, ఇ సేవ లేదా జిరాక్స్ సెంటర్లలో ముందుగా చలానా చెల్లించి సంబంధిత సబ్ డివిజనలో పోలీసు అధికారి అనుమతి పర్మిషన్ పొందాలన్నారు. లేకపోతే పోలీసులు తీసుకును చర్యలకు బాధ్యుల వుతారన్నారు. అదేవిధంగా జాతరలు, పండుఃగలు, వివాహ శుభ కార్య జరిగే సమయంలో ఏవిధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపైన, నిర్వాహకుల పైనా చర్యలు తీసుకుంటా రన్నారు. ముఖ్యంగా ఊరేగిం పుల సమ యంలో యువత మోటారు సైకిళ్ల సైలెన్సర్లను తీసి ఇతరులకు ఆటంకం కలిగించే విధంగా పెద్ద శబ్దములు చేసినా, అటువంటి వాహనములను మోటారు వెహికల్ యాక్టు ప్రకారం స్వాధీనం చేసు కుని వాటిపై చట్టరీత్యా చర్యతీసుకుంటామన్నారు.

చిర్రయనాంలో స్థల పరిశీలన

ప్రజాశక్తి-కాట్రేనికోన

తీర ప్రాంత గ్రామమైన చిర్రయానాం గ్రామంలో ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్న భూమిని అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని యుపి స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆయన వెంట తహశీల్దార్ బండి మత్యుంజయరావు, ఆర్ఐ జి.సత్యవేణి, విఆర్ఓ వెంకటేశ్వర రావు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, ఇంట ర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి.పద్మావతి తెలిపారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం పొందుపరిచిన లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ఈనెల 24 వరకు జరుగుతుందని, ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.